Regd No. H. 41 / M. 3813

విడిప్రతి [illegible]

మాగ్రంథాలు

ఉన్నల నిషాదము
వెల ౧ అణాలు.
నగరో పాఖ్యానము
వెల ౪ అణాలు

గోలకొండ పత్రికాలయం.

గోలకొండపత్రిక

To Let

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కన్ [illegible] స్వభాను భాద్రపద బ ౭ [illegible] సోమవారము ● సంచిక [illegible]

ఇటలీలో బ్రిటిషువారి మొదటి విజయం

సాలమోవాను మిత్రమండలి వారాక్రమించిరి

ఇటలీ

ఇటలీదక్షిణప్రాంతన రెగియో సమీపమున దిగిన బ్రిటిషుపక్షసేనలు సెప్టెంబరు ౧౧ తేదినాటికి అదిగిన చోటినుండి ౭౫ మైళ్ళదూరము ముందుకుసాగినవి. రెగియోకు ౭౦ మైళ్ళ దూరముననున్న "పాల్మి"ని, డెలియనోవా అను గ్రామమును ఆసేనలు సెప్టెంబరు ౬ తేదిన పట్టుకొని ఇటలీకుడివైపున బోవామెరీనాను, ఎడమవైపున పెట్రోసునదికిని చేరినవి. సెప్టెంబరు ౭ తేదిరాత్రి బ్రిటిషుపక్షసేనలు యూఫెమియా సముద్రములో వచ్చిదిగినవి. ౮ తేదిన ఇటలీసేనలు ఆయుధవిసర్జనము చేసియున్నందువల్ల బ్రిటిషు పక్షసేనలు కేవలము జర్మనుసేనలతో మాత్రమే పోరాడవలసియుండెను. ఆరోజు బ్రిటిషువారు నేపిల్సులోను, సార్డినియాలోను, కార్సికాలోను, టారెంటోలోను, రోంనగరమునకు ఉత్తరదక్షిణ భాగములలోను, లెఘూర్న్, జెనోవాలసమీప ములందును, ఇంకనుఇతరములైన ఇటాలీయ సముద్రతీరప్రదేశములందును సేనలను దింపిరి. అమెరికావారిసేనలు టిరేనియా సముద్రతీరప్రదేశమందును, లెగుహార్నులోను దించబడెను. ౧౦వ తేదిన బ్రిటిషుసేనలు పీజో యందు దించబడినవి, ఇటలీ దక్షిణప్రాంతన లోక్రినుండిగ్లో బావరకుడుండెరోడ్డు టారెంటోరేవు. ఆరేవులోనికొన్ని ఇటాలీయుయుద్ధ నౌకలు, ఇంటారీనుదీవి బ్రిటిషువారి వశమైనవి. టారెంటోనుండి కొన్నిబ్రిటిషుసేనలు తూర్పుగా పోయి "బ్రిండిసి" అనుఓడరేవును పట్టుకొనినవి. మరికొన్నిబ్రిటిషుసేనలు ఉత్తరముగాపోయి మొట్ట మొదటి జర్మనుపోలీసుస్థావరమును చూచినవి. కాటంజారో, సాంటాయూఫెమియాలో మారియాలనునవికూడ బ్రిటిషువారివశమైనవి. ఇటలీ పడమట ముందుకుసాగిపోవుచున్న బ్రిటిషు సేనలు వైబోవాలెన్షియాలో దిగినసేనలతో కలిసినవి. సాలెర్నోలో కూడ మిత్రమండలిసేనలుదిగినవి. ౧౦వ తేదినాటికి బ్రిటిషుసేనలు నేపిల్సునుండి బ్రిండిసికి పోవురైలుబాటమీదనుండు ఒక ముఖ్యపట్టణమునకు చేరినవి. సాలెర్నోసముద్రశాఖప్రాంతమునను బ్రిటిషుపక్షసేనలు జర్మనులతోపోరాడుచున్నవి. ఇటలీదక్షిణమునుండి జర్మనుసేనలు ఉత్తరమునకుపారి పోవుచున్నవి. సాలెర్నోప్రదేశమునందు బ్రిటిషు విమానములకును జర్మనవిమానములకును గొప్ప పోరాటములు జరుగుచున్నవి.

* * *

పైన సెప్టెంబరు ౬ తేదినుండి ౧౧ తేదివరకు ఇటలీలో యుద్ధక్రమము తెలుపబడినది. ఇక ౧౨ తేదినుండి ౧౬ తేదివరకు ఇటలీలోని యుద్ధక్రమమును గమనించెదము. సెప్టెంబరు ౯ తేదినుండియే ఇటలీలో యుద్ధము బ్రిటిషుపక్షసేనలకు ఇటాలీయులతో జరిగినయుద్ధముగాక జర్మనులతో జరిగినయుద్ధమైనది. ఆరోజు ఇటలీయసేనలు నేపిల్సుఉత్తరము నను దక్షిణమునను, టూరిన్ ప్రదేశములోను, ఇంకను ఇటలీలోని ఇతరప్రదేశములోను, జర్మనుసేనల తో తీవ్రముగా పోరాడుచు బ్రిటిషుపక్షసేనలకును సహాయభూతములైనవి. ఈరోజులో బ్రిటిషుపక్ష సేనలు ఇటలీదక్షిణప్రాంతమునుండు [illegible]కు ఈశాన్యమున ౩౦ మైళ్ళదూరములోనుండు [illegible] ను పట్టుకొనినవి. ఆకనీసరేవులు, ఇటలీకక్షిణాగ్రమునందు ౧౦ విమానాశ్రయములను ఆధీనపరచు కొనినవి.

టారెంటోలోను బ్రిండిసిలోను దిగిన బ్రిటిషు సేనలు [illegible] ఓడరేవు పట్టుకొని, ఉత్తరమునకు పారిపోవుచుండిన జర్మనుసేనలను తరుముకొనుచు ౫౦ మైళ్ళదూరమువరకుపోయి గయోజా సమీపమునపోరాటము చేసినవి. ఈ గయోజాయందు టారెంటోనుండి సాలెర్నోకుపోవురైలుబాటపైనున్న ముఖ్యమైన విమానాశ్రయము టారెంటోనువాయవ్య దిశనల్బామూరు రైలుబాటయు రోడ్డునున్నకూడలి స్థానమును, కొసెన్జాను బ్రిటిషుసేనలు పట్టుకొని నవి. సెప్టెంబరు ౧౩ తేదిన చెప్పదగినముఖ్యవిశేషము ఇటలీపడమటి సముద్రతీరభాగమందునే పిల్సుఅను రేవుదక్షిణమున ౩౫ మైళ్ళప్రదేశమందు, సాలెర్నోకుఉత్తరమునను పడమటను ముఖ్యములైనపర్వతప్రదేశముల నాక్రమించియున్న బ్రిటిషుసేనల జర్మనుసేనలు చాలఘోరముగా పోరాడి, అంతకుపూర్వదినములలో కోల్పోయినకొన్నిప్రదేశము లనుతిరిగిపట్టుకొని బ్రిటిషుపక్షసేనలను వెనుకకు నెట్టినవి. అందుపై బ్రిటిషువారును, అమెరికనులును సముద్రముమీదుగా క్రొత్తసహాయసేనలను అధికముగాతెప్పించి సాలెర్నోప్రదేశమునకు చేర్చిపోరాటమును సాగించిరి. జర్మనులుకూడ ఇటలీఉత్తరమునుండి సహాయబలములను రప్పించుకొనిపోరాడిరి. ఈపోరాటములో జర్మనులు బ్రిటిషువారిని ఓడింతురేమోయను భయముకూడకలిగినది. సెప్టెంబరు ౧౪ తేదియందంతయు కొంతసేపు ఒకరికొకరు తీసిపోనట్లు పోరాటము జరుగుచుండెను. ఆరాత్రి బ్రిటిషుసేనలు కొద్దిగా వెనుకకుకూడ పోయినవి. ఆవదలినస్థానములలో జర్మనులు చేరిరి. ౧౫ సెప్టెంబరు ౧౫ తేదిన ఇటలీపడమటి భాగమున సాప్రినుండి ఉత్తరముఖముగాపోవుచుండిన బ్రిటిషుసేనలును, తూర్పుభాగమున టారెంటో నుండి ఉత్తరముఖముగ సాలెర్నోప్రదేశమందలి సేనలతో కలియుటకై వచ్చుచుండిన సేనయు సాలెర్నోకు [illegible] మైళ్ళ దక్షిణములో అగ్రోపోలికిని సాప్రికినిమధ్య కొండబాటయందువాలోకుసమీపమున కలిసికొనుటతో సాలెర్నోప్రదేశమందుబ్రిటిషుపక్షసేనలకు ఉపద్రవము తొలగెను. బ్రిటిషు పక్షసేనలు సాలెర్నోప్రదేశమందలి జర్మనుసేనల శ్రేణులను భేదించి, అల్టావిల్లాకుఉత్తరమునమూడు మైళ్ళదూరానికి తరిమివేసి సాలెర్నోసముద్రశాఖ ప్రదేశమందు దక్షిణభాగమున [illegible] కాలోర్ నదికినిమధ్యనుండే ప్రదేశమును జర్మనుసేనలఉపద్రవము లేనిదానినిగ చేసినవి. ఇప్పుడుబ్రిటిషుపక్షసేనలు ఉత్తరమునకుపారిపోవుచున్న జర్మనులనుతరుముకొనుచుపోవుచున్నవి.

బ్రిటిషుపక్షసేనలు ఇటలీ దక్షిణభాగమున సెప్టెంబరు ౧౭ తేదినుండి ౧౯ తేదివరకు మరికొన్ని ముఖ్యస్థానములనుకూడ పట్టుకొనినవి. నేపిల్సుకు ౭౦ మైళ్ళ నైఋతిదిశయందు సాలెర్నోకు ౫౦ మైళ్ళ పడమట నేపిల్సుసముద్రశాఖలోనుండు కాప్రిఅను దీవియున్నది. ఇది నాలుగుమైళ్ళపొడవు, రెండుమైళ్ళ వెడల్పుకలిగియుండును. ఈ దీవి సెప్టెంబరు ౧౭ తేదిన పట్టుకొనబడినది. ఇటలీపడమటి సముద్రతీరభాగమున బ్రిటిషుపక్ష సేనలు బెల్వీడరనుచో అక్కడినుండి ౧౫ మైళ్ళుదాటి స్కాలియాకు చేరినవి. సాలెర్నోకు ఈశాన్యమున ౧౫ మైళ్ళదూరములోనుండు మాంటీకార్వినో. అగ్రోపోలికి ౧౧ మైళ్ళదూరమునందు అల్బనెల్లా కలోర్ నదిప్రదేశమందు ఒక ఎత్తుప్రదేశముకూడ బ్రిటిషు పక్షసేనలవశమైనది. టారెంటోకునుబారికిని మధ్యన గియోజావద్ద ఇంకను పోరాటము జరుగుచున్నది.

డోడెకనీసుదీవులలోని సమోదీవియు, ఈజియన్ సముద్రములోని సామాసుదీవియు సెప్టెంబరు ౧౮ తేదినాటికి బ్రిటిషుపక్షసేనలవశమైనవని ఒక వార్తలోనున్నది. మరొకవార్తలో సెప్టెంబరు ౧౧ తేదినుండి జర్మనుసేనలు డోడెకనీసుదీవులలోనిఇటలీయుసేనలతో రెండురోజులు పోరాడినపిమ్మట ఆదీవులలోనిఇటాలీయసేనల నాయకుడు జర్మనులకులొంగిపోయెనని తెలుపబడినది.

కొంతకాలమునుండి నిరియాలోను, ట్రాన్సుజోర్డానియాలోను ఉంచబడి రహస్యముగనుండిన బ్రిటిషుసేన ఇప్పుడెక్కడికో కదలిపోవుచున్నదట.

ఇటలీలో బ్రిటిషువిమానములు జర్మనుసేనలకు ఉపయోగించుబాటలపై ప్రతిరోజును తీవ్రములగు దాడులనుచేయుచు బ్రిటిషుసేనలకు తోడ్పడినవి.

ఒకపక్షమురోజుల యుద్ధముతర్వాత ఇటలీ దక్షిణప్రాంతమందు మూడు పెద్దరాష్ట్రములును, అనేకములైన మంచివిమానములును బ్రిటిషుపక్ష సేనలకు చిక్కినవి.

ఫాసిస్టుపార్టీ ఉద్ధరణ

హిట్లరుముసోలినీని, వారివెంటనుండి పనిచేసియుండిన పూర్వపుఇటాలీయమంత్రులను, ఫాసిస్టు నాయకులను అనేకులను ఇటలీలోబడొగ్లియోగారి ప్రభుత్వముయొక్క చెరనుండివిడిపించినారు. ముసోలినిఇప్పుడు పూర్వపుఫాసిస్టుపార్టీనిపబ్లికన్ ఫాసిస్టుపార్టీనుపేరుతో పునరుద్ధరించినారు. పూర్వము ఫాసిస్టుపార్టీ అధికారులుగనుండిన వారలు దీనిలో అధికారులుగనుండగలరు. పూర్వపార్టీశాఖలన్నియు మరల ఈక్రొత్తపార్టీకి శాఖలుగనుండగలవు. ఇటాలీయులందరును ఇటలీకై పోరాడుచున్న జర్మనులతోడ్పడవలెననియు, ద్రోహులను శిక్షింపవలెననియుముసోలినిగారు ప్రకటనచేసినారు.

* *

బాల్కన్ దేశములలో ఇటాలీయసేనలప్రధాన నాయకుడు జర్మనులకు లొంగిపోయినాడు.

* *

లీశటాయనౌకలు ఇంకనుబ్రిటిషువారు తెలిపిన రేవులలోవచ్చి చేరుచున్నవి. కానితూర్పుఆసియా ఖండమంతటను ఇటాలీయసేనలను నౌకదళములను తామునిరాయుధులనుగచేసితిమనియు, ఇటాలీయనౌకలను ఎక్కడికిని కదలిపోకుండ బంధించితిమనియు, జపానువారుఆక్రమణలోనుండు ప్రదేశములలో ఇటాలీయుల సొత్తులను జప్తుచేసితిమనియు సైనికేతరులైన ఇటాలీయులపై నిగ్రానియుంచినామనియు జపానీయప్రభుత్వప్రకటనలో తెలుపబడినది, కొన్నిఇటాలీయనౌకలను ఆనౌకలఅధికారులు జర్మనులకు చిక్కకుండ చేయుటకై సముద్రములోముంచివేసినారు.

* *

యుగోస్లావియాలో తూర్పుబోస్నియాలో గోరాజ్డెఅను పట్టణమును ఆజే శభక్తులు ఆక్రమించినారట.

రష్యా

రష్యాలోరష్యనుసేనలు స్టాలినోను పట్టుకొని నవార్త చాలముఖ్యమైనది, స్టాలినో ఆక్రమణచే దానికితూర్పుననుండు ప్రదేశమంతయు రష్యనుల వశమైనది. జర్మనులుపడమటివైపు డానీపర్ నది తట్టుకు పారిపోవుచున్నారు. మరియు ఈఆక్రమణచే రష్యనుసేనలు డానెట్జుప్రదేశముతో పరిశ్రమలందు ప్రదేశముయొక్క మధ్యభాగమునకు చేరినవారలైయున్నారు, ఆప్రదేశములోనుండే రైలుబాటలన్నియు రష్యనులవశమైనవి. స్టాలినోలో చాలముఖ్యములైనగనులును, ఉక్కుకేంద్రములునుండెన్నవి, స్టాలినోజర్మనులనుండి జారిపోవుట వల్ల జర్మనులకు డాన్బాసుప్రదేశములో ఆస్కారములేకపోయినది. ఈడొనెట్జ్ బాసు ప్రదేశములో రష్యనులు స్టాలినోకు ౧౫ మైళ్ళ వాయవ్యమున నుండు ఆకిటికెనోవనుపట్టణమును పట్టుకొనినతర్వాత డాన్బాసునుండి డానీప్రోపెట్రోవ్స్కుకు పోవు ముఖ్యమైనరైలుబాటను దాటినారు ఖార్కోవుకు నైఋతిదిశలో డాన్బాసునుండికీవుకు పోవు రైలుబాటయందుండు బార్వెన్కోవోను, జాపోరోజీ, డానిప్రోపెట్రోవ్స్కువద్ద డానీపర్ నదిమీదనుండువంతెనలకు చేరురైలుబాటలను వశము లోనుంచుకొనుటకు ఉపయోగింపగల పాల్టావా, ఖ్యా, బాస్లినోఅను రెండురైలుజంగను పట్టణములను రష్యనుసేనలుపట్టుకొనినవి. బ్రియాన్స్కు. కొనోటాఫ్ వలన తమకుచిక్కినందువల్ల రష్యను సేనలు సెబాస్టపోల్ నుండి తాగన్రోగువరకుపోవురైలుబాటపై దెబ్బతీయగలిగినంతచేరువకు వచ్చినట్లే మాట. ఈక్రిమియానుండి నేరుగాపోవు రైలుబాట ఇదియొక్కటియే ఇప్పుడుజర్మనులు క్రిమియాతో రష్యనులమట్టడిలో చిక్కినారు॥ డానీపర్ నదియొక్క ఒకఉపనదియగు డెస్నానుదాటి రష్యనులు దానిపడమటిగట్టున అనేకస్థానములనుపట్టుకొనినారు డానీపరునకుతూర్పున జర్మనుసేనల దుర్గములు రష్యనులదెబ్బలకు కూలిపోవుచున్నవి. యుక్రెయినులో రష్యనుసేనలు కీవునుండి ౮౦ మైళ్ళదూరమునకుచేరినవి కీవుమీదికి రష్యనుసేనలు రెండు శాఖలుగా పోవుచున్నవి. ఈప్రదేశమునందు అనేక స్థానములలో జర్మనుసేనలు రష్యనుసేనల మట్టడిలో చిక్కుకొనినవి.

క్రిమియాయందు ముఖ్యమైన కట్టకడపటిరేవున్ను, టాగన్రోగుకు ౬౫ మైళ్ళపడమట నున్నది. యూసిగుమారి యుపోల్ ను రష్యనులు ఆక్రమించినారు.

గోలకొండ పత్రిక

స్వభాను సం॥ర భాద్రపద బ॥ ౭ సోమవారము

లంచాల నిరోధము

హైదరాబాదు రాష్ట్రములో లంచాలు చాలా పెరిగిపోయినవి. ఈమాట మే మనుటలేదు- మ. ఘ. వ. నిజాం ప్రభువుగారే ౨౦ యేండ్లనాడే యీమాటను చెప్పుచూ దానిని నిరోధించుటకై ఫర్మానును ప్రసాదించిరి. అంతటితో ఆవ్యవహారము ముగిసినట్లే. ప్రభుత్వమువారు దానికనుగుణ్యమగు చర్యలను సాక్షాత్తుగా పుచ్చుకొనలేదు. మధ్య మధ్య సమితులను ఏర్పాటుచేసి వారి అభిప్రాయాలను పొందుచూవచ్చినారు, కాని లంచాల నిర్మూలక నియమావళిని ప్రకటించలేదు. లంచాలు తగ్గలేదు. తగ్గలేదని మరల మేమనుటలేదు. అనల్ మలిక్ సిద్ధాంత ప్రతిపాదకులైన ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంఘమువారే అన్నారు. మరల ఈ రెండేండ్లనుండి అప్పుడప్పుడు ఈ ముచ్చటను వింటూవచ్చినాము:- ఎప్పటికిన్ని విన్నముచ్చటనే అని అనుకొన్నాము: కాని ఈ రెండు వారాలనుండి ఒక క్రొత్తవార్త బయలుదేరినది. అదేమనగా ఎవరో బ్రిటిషిండియావారట, బిహార విరాజమానులట, గైర్ ముల్కీలట, వారిపేరు ఖాన్ బహాదూర్ మహమ్మద్ ముజఫర్ సాహెబ్ గారటవారిని హైద్రాబాదు ప్రభుత్వమువారు లంచముతినేవారినిపరిశోధించిపట్టుకొనివిచారించిశిక్షించుటకై లంచపు నిరోధకోద్యోగిగా నియమించినారట. ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడని తెనుగుబోట సామెతయై యున్నది. అట్టి యింటిదొంగలను పట్టేదానికి ఏ పంజాబునుండియో (ఈ ఖాన్ బహాదూర్ గారి జన్మమండలమేమో తెలియక ఊహించి యిట్లనుచున్నాము.) ఒక ఖాన్ బహాదూరు గారిని వెదకి వెదకి యిక్కడికి దిగుమతి చేయవలసిన అవసరము కానరాదు. హైద్రాబాదులో జన్మించిన హైదరాబాదీలకు పెద్ద ఉద్యోగాలియ్యక ఎప్పుడున్నూ గైర్ ముల్కీలనే పిలిపించుటయేల? ఉద్యోగాలకు బయటివారు! దక్కనీ సంస్కృతి అని గానముచేయుటకు ఈ దక్కనీ హైదరాబాదువారా? పాట పాడేది దక్కనివారు ఇనాం పొందేది ఉత్తర హిందూస్థానమువారా? రాష్ట్రములోని లంచగొండి తనమును నిరోధించు కట్టుదిట్టములు చేయగల బుద్ధిమంతులు ఈ రాష్ట్రములో లేరా? అంతమాత్రానికే ఈరాష్ట్రము గొడ్డుపోయినదా? ఈ రాష్ట్రములో కావలసినంత దిట్టమైన బుద్ధిమంతులు కలరని రయ్యత్ పత్రిక కొందరి పేరులను సూచించినది. వారం జరిమాటు రేమోకాని అందు తురాబలీగారిని గురించిమాత్రము మేము సంపూర్ణముగా మా సమకాలికాభిప్రాయముతో నేకీభవించుచున్నాము. తురాబలీగారు బాగాతు తాలూక్దారుగా నుండిరి. టప్పా ప్రధానాధ్యక్షులుగానుండిరి. వారెందు పనిచేసినను ఉత్తమోత్తమముగా సేవచేసియుండిరి. మొత్తం రాష్ట్రములోని అధికారులు కనిపెట్టని పద్ధతులను కనిపెట్టి వారు తమకచ్చేరీలో ప్రవేశపెట్టియుండిరి. వారిలో పక్షపాతము, అసహనము, మతోద్రేకము, ఏకోశమందును అణుమాత్రము కూడలేదు. అట్టి యుత్తమోత్తములను వదలుకొని గైర్ ముల్కీలను మన ప్రభుత్వమువారు కంట్రిబ్యూషనుతోను, ఎక్కువ వ్యయముతోను దిగుమతి చేసుకొనునంతటి అవస్థ యెందుకవచ్చెను.

రాష్ట్రములో లంచగొండితనము నిర్మూలమగునట్లు అను విషయాన్ని గూర్చి మేము రెండు సంవత్సరాలకు పూర్వము విపులముగా వ్రాసియుంటిమి. ఉద్యోగాలకై ప్రాతులా డేవారు రెండు మూడు ఉద్దేశాలుకలవారై యుందురు. అదొక సంపాదనమార్గము. పచ్చికరువు వచ్చినను పట్టెకరువు వచ్చినను వారికి తాలకు కరువు రానేరాదు. పైగా వారికి సెలవులు కావలసినన్ని ప్రభుత్వము ఇస్తుంది. అవిచాలవని సాధారణముగా సంవత్సరానికొకటి రెండు నెలల సెలవులను అధికారులు హక్కుగా జీతముతో సహా పొందుచుందురు. అంతేకాదు వారికి పెన్షన్ దొరుకుతుంది. వారికి పెద్ద అధికారాలువస్తే తమ బంధుమిత్రులకు ఉద్యోగాలు యిప్పించుతారు. ఆబంధువర్గానికి గొప్ప అర్హత పనియుండదు. గొప్ప సిఫారసు అవసరం ఉంటుంది. అట్టిసిఫారసుపొంది ఉద్యోగము పొందిన వారిలోనే ఎక్కువగా లంచగొండి తనము వ్యక్తమగుచుండును. లంచాలు అధికారిస్వయముగానే తీసుకొనక్కరలేదు. ఒక యేజంటుద్వారా తీసుకొన వచ్చును. భార్యద్వారా తీసుకొనవచ్చును. బహుమానాలు, ముత్యాలహారాలు, బంగారు సామానులు అనుపేరుతో తీసుకొనవచ్చును. ౧౦ వేల విలువచేయుస్థలమును ౧౦౦౦రూపాయలకే తీసుకొనవచ్చును. ఈవిధముగా లంచాని కెన్నెన్నో సంకేతాలుండును. ఇవి పెద్దవారి ముచ్చట్లు. చిల్లరగుమాస్తాలపోరు ఇంతింత అనికాదు. వారికి చెందవలసిన రూపాయియో పదిరూపాయలలో లంచం దొరకకుంటే పనిపడి వచ్చినవారిని కావలసినంత పీడింతురు. ఇట్టివెన్నెన్నో కలవు లెండి. ఇవన్నీ రూపుమాయవలెనంటే ప్రభుత్వమువారు చాలా కఠినముగా వర్తించవలెను. లంచములు కొన్నవారిని బర్తరఫ్ చేయవలెను. సీ. ఐ. డీలను అధికారులవెంట నియోగింపవలెను. లంచముల విచారణకై ఒక ప్రత్యేకకచ్చేరీనే పెట్టవలెను. వారలు గ్రామాలలో తాలూకాలలో ప్రతిఅధికారివిషయము లోగుపూస్తావిషయములో ఏమేమనుకొందురో నమ్మకమైన రిపోర్టులు తెప్పించుకొనవలెను. ప్రతి కచ్చేరీలో జాబులు, అర్జులు, జవాబులు, కేసులు మున్నగునవి, ఎంతెంత కాలములో జారీకావలెనో ఎంత కాలములో తీర్పు కావలెనో ఒకనియమావళిని కావించి వాటి ప్రకారము ఆచరించని అధికారిని శిక్షించుచూరావలెను. ప్రతికచ్చేరీలో షికాయతురిజిష్టరు ఒకటి యుంచవలెను. ఇదివరలో తురాబలీ గారు అధికారిగానుండినప్పుడు ఏ యేర్పాట్లు చేసియుండిరో అట్టి యేర్పాట్లను ప్రతికచ్చేరీలో ప్రవేశపెట్టవలెను. ఇట్టివెన్నియో అవలంబించవలసిన విషయాలుకలవు. మాకొక్కరికే ఇన్నితోచితే అనేక మేధావంతుల అభిప్రాయాలను ప్రభుత్వమువారు పలుమారు పొందియున్నారుకదా! రెండేండ్లనాడు హైకోర్టువారు న్యాయస్థానశాఖలో లంచగొండి తనాన్ని నిర్మూలించుటకై విచారణలు చేసియుండిరి కదా. అవన్నింటినుండివారికి ఒక ఉత్తమమైన మార్గమును అవలంబించుటకు సతహాలు లభించియుండును. మొత్తముపై లంచాల ఘోరము మించిపోయినది. ప్రజలకు దానివలన చాలా నష్టకష్టాలం కలుగుచున్నవి. ప్రజల సౌకర్యము, ప్రధానముగాన ప్రభుత్వమువారు రాష్ట్రములోని అధికార అనధికార వర్గములనుండి సహకారము పొంది తగిన నిరోధములను అవలంబింతురని కోరుచున్నాము.

జంగులపై దావాలు

హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషనువారు ౯ సెప్టెంబరునాడు సమావేశమైరి. నగరములో చాలామంది పెద్దపెద్దమహానుభావులు మునిసిపల్ పన్నులను ఏళ్లకొలదిబడిఇయ్యకపోయినారు. వారు బుద్ధిపూర్వకముగా ఎగురగొట్టినను ఎగురగొట్టియుండవలెను లేదా పోలీసువారు కార్పొరేషనుకు సహాయపడుటలో తమవిధిని బాగా నెరవేర్చియుండలేదనిఅనవలెను-అని సభ్యులు అభిప్రాయపడుచు ఇక ఈపద్ధతిసాగగూడదని నిశ్చయించుకొని కోర్టులో వారిపైదావాలుచేసి రాబట్టుకొనుటకై తీర్మానించిరి-ఇంతవరకు వివిధ మునిసిపల్ పన్నులను ఇయ్యకపోయినవారిలో ఈక్రింది పెద్దలుకూడా చేరినారు నవాబులు కాజిమార్జంగు, రసూలయార్జంగు, సైపునవాజుజంగు, అప్రపునవాజుజంగు, నవాబు షహీదుయార్జంగుబహాద్దరు మరియు హామిదలీఖాన్ గారు [ఔరంగాబాదు సెషన్ జడ్జి న్యాయాధికారి) ఖాజాహామిదుద్దీన్ గారు [సహాయ పోలీసు కొత్వాలు] రహీము దీనాయిగారు వగైరాలు-

---

హైద్రాబాదు క్షుద్బాధానివారణ సంఘముతో ఇటీవల నొక కార్యకారిణీసభలో ఈక్రింది బహాదూరుఖాన్ గారు రీతిగను తీర్మానమును ప్రవేశపెట్టిరి.

"ఈసంఘమువారికి నమ్మకమగు వారిద్వారా, కొన్నిఅను ఎగుమతిచేయుటకై రివిన్యూశాఖవారు తప్పచేయుచునున్నారు. ఈశాఖాలో విరివిగా కొన్నిఅను ఎగుమతిచేసినచో ఆజూనుద్ద నెలలలో హైద్రాబాదులోకూడా బెంగాలులోని ఘోరపరిణామ సంభవింపవచ్చును. కావున ప్రభుత్వమువారికి మాకుపుట్ట బాగాపండి మనకు తిండి ధాన్యము మిగులునని నమ్మకము కలుగునవరకట్లు చేయగూడదని ప్రభుత్వమును కోరుచున్నాము" ఈతీర్మానాన్ని యం. నరసింగరావు గారున్నూ హసనుద్దీన్ గారున్నూ బలపరచిరి. ఈసభలోనే ఈసంఘానికి శ్రీయుత రాజా గారు ప్రధానపోషకులుగానుండుట అంగీకరించినారని ప్రకటింపబడెను.

*

హైద్రాబాదు రాష్ట్రములో రేషన్.

ఇంకొంతకాలము ప్రభుత్వాజ్ఞాపకారం ధాన్యం ప్రకటించి కొంతెంత కావలెనో అంతేయిండికగాను సెలవుఇక్కడి చ్చేపద్ధతి హైద్రాబాదురాష్ట్రములో ఇంతలో ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్రములో అమయిస్తుందవచ్చిన చోట్లనెల్లా దీనిని ప్రవేశపెట్టుటకై ప్రధానామాత్యులు మ.ఘ.వ.వారు సెలవిచ్చినారు. ప్రభుత్వమువారు ప్రజలనుండి రోజురోజు వివరణకోరితే దానికిఅనుకూలమగుచెప్పకుండా జవాబియ్యవలెను. ఈవిధముగా ఎవరు యిచ్చినవారికి ౬ నెలల జెయిలు శిక్షకుగాని ౧౦౦౦రూ॥ జుర్మానాయో విధింతురు.

*

హైద్రాబాదు మునిసిపాలిటీకి ఆదాయముకన్నా వ్యయం ఎక్కువ అయినచేత నష్టాన్ని పూరించుటకై ప్రతిపన్నించిటూవలె అనేకరకాల పన్నులను వసూలు చేయవలెనని తీర్మానించినారు. ఉద్యోగులలో చాలామంది పనికిరానివారున్నూ అనవసరమైన నున్నూ ఉన్నందున వారిసంఖ్యను తగ్గించవలెననియు, ఇకముందు కేవలం అర్హులైనవారికే ఏర్పాటు చేయవలెననియు తీర్మానించిరి.

* *

౧౦ంతమాకు హైద్రాబాదునుండి పోవుటకు సభ్య కృష్ణానదిపై వంతెనకట్టినారు. రాయచూరువద్ద దేవసూగూరువద్ద గ్రామంవద్ద కట్టినారు. దానికి ౧౩ లక్షలు పైగా పట్టినవి. దానికి ప్రారంభోత్సవమును మ.ఘ.వ. నిజాంగారు ఇంతలో చేయుదురు.

వర్షాలు కష్టపడి గాకురిసినా, చెరువులు చాలా కాళ్ళుఅనిండినా బియ్యంధరకన్నటమూరుగా నాడు మునుపటి కూరగాయలు పండినవి నల్లాకటి తిరిగిపోయినవి. ఇంతలో రేషన్ కానున్నదని ధరలు ఇంకా పెంచుతారేమో? అని జనులు భయపడుచున్నారు.

* *

రెడ్డిజనసంఘ రజతోత్సవము

రెడ్లు తమ మాతృసంస్థను మరువకుందురు గాక.

హైదరాబాదు రెడ్డిజనసంఘము, స్థాపితమై ౨౫ఏండ్లుదాటి ఇప్పుడు ౨౬వసంవత్సరమున నడచుచున్నది. రెండేండ్లక్రిందట రజతోత్సవము చేయతలపెట్టిరి, కాని కొన్ని పేర్పడినందున ఆగిపోయిరి- ఈసంవత్సరము రజతోత్సవమును గట్టిగా తప్పకుండా జేయుటకు నిశ్చయించినారు. గతవారము దానికైఏర్పడిన ఉపసంఘము సమావేశమై కార్యక్రమమును ఆరంభించినది. ౧౯౪౩ డిసెంబరు ౨౭, ౨౮ తేదీలలో ఈ యుత్సవమును చేయుటకు నిశ్చయించినారు దీనికిగాను కనీసము ౫౦వేల రూపాయలు మూలనిధికై వసూలుచేయుటకై నిశ్చయించియుండిరి. అయితేఅది కనిష్ఠమూలమను,వీలుగలది రెడ్డిసంఘము వారి యౌదార్యముగలది ఒక లక్షవరకు ద్రవ్యముసమకూర్చు కుతూహలము కలదు-ఇంతలో ప్రతితాలూకా రెడ్డిప్రముఖులకు జాబులువ్రాయనున్నారు-ఈసంఘము పరిమితమైనది. కావున అందరురెడ్లున్నూ ప్రప్రథమమున ప్రధానముగా ఈరెడ్డిజనసంఘమునకు తమవిరాళములనిచ్చి తర్వాత యితరసంఘాల కిచ్చుకొనవచ్చును. తనను పాలిన ధర్మముండమకదా! ఇతర ఆంధ్ర సంఘాలకు అన్ని వర్ణాలవారున్నూ దానముచేయుదురు- అవి వివిధసంఖ్యపై ఆధారపడినవి- కాని రెడ్డిజనసంఘము కేవలము రెడ్లపైననే ఆధారపడినది- కావున ఏయితరసంఘాలు రెడ్లవద్దకు ద్రవ్యసహాయానికి వచ్చినను వారుముందుగా ఈ రెడ్డిజనసంఘమును జ్ఞాపకముచేసుకొందురుగాక- చేసుకొని దానికియ్యదలచినదానమును ప్రత్యేకించి తర్వాత తమకువీలున్నచో యితరసంఘాలకు ఇచ్చుకొందురుగాక- అని పత్రికాముఖముగా రెడ్డికులస్థులందరికిన్ని మనవి చేసుకొనవలెను. (ఒక ఆహ్వానసభ్యుడు)

* *

శ్రీకృష్ణ దేవరాయాంధ్రభాషా నిలయం, కర్ణాటక సంగీతం

౨౧-౯-౪౩ మంగళవారము సాయంకాలము ౫-౩౦ గంటలకు, శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయమునందు శ్రీపర్వతనేని వీరయ్య చౌదరిగారి వలన "కర్ణాటకసంగీతము"ను గూర్చి సోదాహరణముగా ఉపన్యాసముజరుగును. దయచేసి సోదర సోదరీమణులందరును రా ప్రార్థన.

బిమరు, వేంకటశేషయ్య

* *

సికింద్రాబాదులో మార్జోరిబాంక్సు అనువారు పోలీసుల సూపరింటెండెంటుగా పనిచేయుచుండిరి. ఇప్పుడు వారిస్థానములో ఫుల్కిన్ గారు నియుక్తులైనారు.

* *

ఇటీవల పుష్కలంగా వర్షాలవల్ల హైద్రాబాదులోని గండిపేట, హిమాయత్‌నగరు, మీర్ ఆలం, హుస్సేన్ సాగరు చెరువులన్నినిండిపోయినవి గండిపేట చెరువులోని నీరును ఏవర్షంపడకున్నామూడేండ్లవరకు ఏకధాటిగా హైద్రాబాదు సికింద్రాబాదు నగరాలకు నీరుసప్లైచేయుగలుగుతుంది. గండిపేటచెరువులో నీటిమానముపైన ౨౭ అంగుళాలెత్తు నీరునిండినది. చెరువు పూర్తిగా నిండుటకు ఇక ఆరుఅంగుళాలే మిగిలినవి. హిమాయత్‌సాగరు ౯ తూముపైన ౧౦అడుగులనీరువచ్చినది. అనగా పూర్తినిండుటకు మూడు అంగుళాలే మిగిలినవి. నిజాంసాగరు అరువదిఅంగుళాలు నిండి పొరిపోతున్నది. కుంటీరా మూసీపాదభాగమందే చాలాచెరువులు తెగిపోయినవి. వాటిని మేరీ చేయుచున్నారు.

* *

ఘ-వ. బిరాదయువరాణీగారు ౧౫ సెప్టెంబరు నాడు ౫౦మంది స్త్రీప్రముఖులను తమతోకలియుటకై పిలిపించి వారిద్వారా తాన్ని ప్రసంగించిరి. హైద్రాబాదునగరములో క్షుద్బాధనివారకసంఘమువారు అతిదరిద్రులకు ౧౫ అణ్ణువడుకాణాలను తెరుచుచున్నారు ఇవరకు ౩ తెరిచినారు ఇంకెనిమిదితెరవక అణ్ణువగా ధాన్యంఅమ్మితే ౭౦ వేలలో నష్టమువచ్చును. దానిపూరించవలెను కావున స్త్రీసంఘమువారు ౭౦ వేలనిండిన ద్రవ్యమును దానముగా ఊరాలునుండి వసూలు చేయవలెను.

... ...

సెప్టెంబరు ౧౫తేదీనాడు దేశభక్త కొండా వెంకటప్పయ్య గారున్నూ, ఐచావలి నాగేశ్వరరావు గారున్నూ, టి-రామభద్రయ్యగారున్నూ రాజా అప్సీముకోనదిలికినాడు హాంకాయిదిచిర్లుతూ హైద్రాబాదులోనికి శ్రీమతి సరోజినీ నాయుడుగారిని దర్శించుటకుపోయిరి శ్రీమతిగారు చందానిచ్చిరి. శ్రీమతిరంగమ్మగారు ఆంధ్రమహిళాసభాపక్షాన ౫ రూపాయలిచ్చిరి.

... ...

యువరాజు సవాబులు హైద్రాబాదుకు హైకోర్టుకు గిరిగీసివేసినారు.

* *

గురుగోవిందసింగు అను పుస్తకము యుధిష్ఠిర్ అనుపేరుతో వ్రాయబడినది హైద్రా- రాష్ట్రములో నిషేధించబడినది.

* *

హైద్రాబాదు చక్కెరకంట్రోలు అధికారియింటిలో ఏర్పాటుకానున్నది.

* *

నరసరావుపేట తాలూకావాస్తవ్యులైన నరసింహాచార్యులు అనువారు శ్రీకృష్ణపట్టణ, జే. ఖాతానిలయంలో సత్రహారమునాడు అజ్ఞానధ్యానముచేసిరి.

* *

పండిత నరేంద్రజీగారిపై గుల్బర్గాలో విచారణజరుగుచున్నది. రెండుసాక్ష్యాలు తీసుకొన్న తర్వాత ౨౦ఆక్టోబరు నాటికి వాయిదావేయబడెను.

* *

కాలమానము

౨౦ఆగస్టు నాటివరకు హైద్రాబాదురాష్ట్రము లో కాలపరిస్థితినిగూర్చి ప్రభుత్వమువారిట్లు తెలుపుచున్నారు. రాష్ట్రమంతటను వర్షముకురిసినది- ఒకవారములో ౨౦ఆగస్టువరకు పర్భనీలో ౧౪ అంగుళాలు కల్వకుర్తి(మెదకు)లో ౧౧ పర్గి(మహబూబునగరు)లో ౯ అంగుళాలుకురిసెను. జూన్ మాసమునుండి ౨౦ఆగస్టువరకు ఇట్లువర్షం సగటున పడినది.

హైద్రాబాదునగరం	౮౪ అంగుళాలు
ఆత్రాపుజిల్లా	౫ ,,
వరంగల్	౮ ,,
కరీంనగరు	౯ ,,
ఆదిలాబాదు	౨౧ ,,
నిజామాబాదు	౪ ,,
మెదకు	౭ ,,
మహబూబునగరు	౬౪ ,,
నల్లగొండ	౫౧ ,,

మరాట్వాడాలో ౩నుండి ౬ అంగుళాలవరకు ఐదు జిల్లాలలో కురిసినది.

వరిచేలలో చేపలు పెంచుట

ఇకముందు వరిచేలకు రోగాలపురుగులు తగిలి పంటలు చెడిపోకుండా చేపలపిల్లలను మళ్ళలోవదిలితే అవిపురుగులుతినును. పైగా వాటియొక్క మలాలు చేలకెరువుగకూడా అవుతుంది- వరిపంటయొక్కువగాపండుతుంది. అని వ్యవసాయ పరిశోధకులు కనుగొన్నారు.

* *

చక్కెరనెర ఇరాఖ్ లో మనదేశమంతపడం తలవరకున్నదట. యుద్ధం మొదలైనప్పుడు చక్కెరను పెప్పన్నింటు బిళ్ళలు గాచేసి ఎగుమతిచేసిరి. ఇప్పుడట్లుకూడ చేయుటకుండపఏర్పాటు చేసినారు-

* *

చింతగింజలకు గిరాకీవస్తున్నది. ఇంతవరకుపూలు పుగడజెపట్టించి నేస్తుండిరి. దానికంటే ఇంతగింజలసరి చాలాబాగాపనిచేయునని కనిపెట్టినారు. ఇక మిల్లులలో అంతావాటినే వాడుదురు

* *

సత్యార్థప్రకాశ గ్రంథముపై చేయివేయుటకు చిన సింధుప్రభుత్వము యొక్కయు చేయివేయు ఆలోచనలోనున్నట్లు తెలియవచ్చిన భారతప్రభుత్వమురొక్కయు దృష్టికి తమఅసమ్మతిని తెలుపుచు హైద్రాబాదు రాష్ట్రములోని ౩౦౦ ఆర్యసమాజసంఘాలు తీర్మానాలు చేసినవి.

* *

జాబు

ఇంకెవ్వరికైనా స్థానముందా?

హైద్రాబాదుసమాచారం అను ప్రభుత్వపత్రికలో ఇదివరలో శ్రీ క. సీతారామయ్యగారి వ్యాసంవచ్చినది. ఈమాసములో వారిఅల్లుడట శ్రీ స. వెంకటహనుమంతరావుగారి రేడియోవ్యాసం వచ్చినది. అయితేదానిని ఉల్లేఖించితే హైద్రా. సమాచారంపేరు చెప్పవలెనట, ఆవ్యాసం హైద్రా-రేడియో - రిపోర్టు. గంగాస్నానానికి కొండుభొట్లఅన్నట్లు రేడియోవారిపేరునువదలి సమాచారంమేను ఎందుకుప్రచురించెనో తెలియదు. ముందుమంజిలులో సమాచారములో ఆచార్య రాయప్రోలువారి వ్యాసాలు గారివ్యాసం వచ్చెనట. ఇదివరలో ముహమ్మద్ ఖాసింఖాను సాహెబులవారి రేడియోవ్యాసం వచ్చినది. అన్నీ తెలుగు అకాడమీ రిపోర్టుగాలే. వారివే ఈ హైద్రా-సమాచారంలో వచ్చేవివ్యాట్లు చేసుకొన్నట్లా? ఇంకెవ్వరూ వారికికొరకనట్లేనా? శుభాభానమేమి తెలుపుతేశా?

ఒక హైద్రాబాదీ.

మహబూబు నగరము

(స్వ-వి) ౮-౧౨-౧౯౪౩

కసీసము రెండువారాలనుండి వర్షము బాగుగా పడుచున్నది. చెఱువులకు కూడా కొంతవరకు నీరు వచ్చినది. ప్రస్తుతపు అతివృష్టివల్ల చేలకు నష్టమే. ప్రత్తి పంటలు చెడిపోవుచున్నవి. పాతయిండ్లు కూలిపోవుచున్నవి. నుసలిబక్కలు లేలబట్టుచున్నవి. వాతపైత్యరోగములు ప్రబలుచున్నవి. అప్పటప్పటకు ఆరోగ్యశాఖవారు మాటుపెట్టుకొనికూర్చుండి.

సర్కారీదుకాణములలో రేషను లేనిదే చక్కెరగాని గ్యాసునూనెగాని ఇచ్చుచుండుటలేదు. రేషనుకార్డులు ఎన్నియో కేటాయింపవలసియుండెను, ప్రతిమాసము క్రొత్త రేషను పొందవలసియుండును. పూర్వమురీతిగా రేషను లేకుండగనే కేంద్రం చక్కెర గ్యాసునూనె వరకు సర్కారీదుకాణముల నుండిఇచ్చుటకు ఏర్పాటు చేసినయెడల సంతకు వచ్చిన పల్లెటూరువారు, రేషనుకార్డు పొందవలెనని వారికి యెంతయో లాభకరముగా నుండెడిది.

ఈగ్రామపు ఎర్రగుంటనుండి నాలుగైదుఇండ్లు నీటిచే ఆవరింపబడినవనికూడ తెలిసినది. తుసంట తూముపిడిచిపేసిన ఈలాంటియిబ్బంది యుండనేరదేమో?

కొన్నిస్థలాలలో చెత్తనుండి లాగచేయుండ చెత్త ఒకచోపోయుచుండురు. అచ్చటనే పిల్లలు పెద్దలు గురుశంకకు వెళ్ళుచుందురు. ఈలాటి అపరిశుద్ధకార్యాలు జరుగకుండగా వార్డుకమీషనర్లు చూచుచుండ వలయును.

జొన్నల దానము

(ఓ.వి.) సదాశివపేట, ౭-౧౨-౪౩

మెదకుజిల్లా సదాశివపేటలో వర్తకసంఘము వారు శ్రీయుత బచ్చు వెంకటేశ్వరగుప్త హైకోర్టు వకీలు, యెక్స్-లేజప్పా బి ఎ సాహుగారి పత్యనకేతనముక్రింద కరవుదీనులకును, కూలిచేసుకొని బ్రతుకశక్తిలేని పేదలకు ప్రతిసప్తాహము పావుసేరుజొన్నలు ప్రతిదినము ఉచితముగ పంచుచున్నారు.

ఆర్యవైశ్య సేవాసంఘము యొక్క తృతీయ వార్షికోత్సవము

(ఓ-వి) వరంగల్లు ౧౦-౯-౪౩

పైఉత్సవము వరంగలులో శ్రీవిశ్వేశ్వరాలయములో శ్రీ ఆకారపు నరశింగశ్రేష్ఠిగారి అధ్యక్షత క్రింద జరిగెను. ప్రారంభకులైన శ్రీ డాక్టరు టి. సూర్యనారాయణమూర్తిగారు ఈసంఘము చేస్థాపింపబడిన ఆంధ్రపాఠశాలను హైస్కూలు వరకు వృద్ధిచేయగలననియు, దీనికొరకు లక్షరూపాయిలు (౧౦౦౦౦౦) మూలధనము ప్రోగుచేయ వలయునని యు సూచించిరి. శ్రీ తోట చంద్రశేఖరంగారు, శ్రీ-జే లక్ష్మినారాయణగారు శ్రీ యం. యస్. రాజలింగంగారు మొదలు నాగలఇతరఉపన్యాసకులు పైపాఠశాలావశ్యకతగురించి ఉపన్యసించిరి.

నాలుగుమాసములక్రితమే ఈపాఠశాలను ఆంధ్రవైశ్యకళాశాలగా మార్చుటకు శ్రీ ఆకారపునరశింగంగారి అధ్యక్షతన తీర్మానింపబడెను. అట్టితీర్మానము ఇంతవరకు నెరవేరనందుకు ఉపన్యాసకులు విచారమును వెలిబుచ్చగా శ్రీ కొండూరు రామలింగంగారు ఈసవత్సరములోగా తప్పకుండా మూలధనము ప్రోగుచేయుదుమని వాగ్దానమిచ్చిరి. అంతియేగాక మూలధనము ప్రోగగునంతవరకు నెల ౧కి రు.౧౦౦ లు శ్రీ ఆకారపు నరశింగంగారును, శ్రీ తోట చంద్రశేఖరంగారును, ఇచ్చుటకంగీకరించిరి శ్రీ బొల్లం లింగయ్యగారు పాఠశాల పేరన రు౧౦౦౦వ్యాపారములోనుంచి దానివలన వచ్చు లాభమును ప్రతివత్సరము ఇత్తుననిరి.

అన్న దానము

(ఓ.వి.) మిర్యాలగూడెం

యిప్పుడు ప్రస్తుతపరిస్థితులవల్ల బీదజనులనేకులు ఆకలిబాధచూచి ఓర్వలేక మిర్యాలగూడెం వర్తకసంఘమువారు దాదాపు అయిదుమాసముల నుంచి ప్రతిదినము రెండువందల యాభైయిమందికి పొంగలిపోసి సరిపుచ్చుతూ అన్నదానముచేసి క్షుద్బాధతీర్చుచున్నారు. చాలా సంతోషకరమైన విషయము.

మరియు యీవారంలో అనగా వారమురోజులక్రిందట వర్షము పడినందువల్ల ధాన్యముల ధరలు తగ్గించినారు. అందువలన వారికి కొన్నివేలరూపాయలు నష్టమగుచున్నవి. శేషు భాద్రపద బతుకుపురతకు అన్నదానము సదా చేయుదురు.

[౧౦౦ వందలకు ఎన్నాళ్లవరకు పెట్టుటకై నిలువు కొనినారా? గో.ప.]

లేఖలు

శ్రీ "గోలకొండపత్రిక" అధిపతిగారికి

ఆర్యా!

౧౨-౮-౪౩ తేదీగల "గోలకొండపత్రిక" లో "శ్రీరామాచారి ప్రహసనము" అనేశీర్షిక క్రింద ఉన్నరచనచూచినాను. సదరురచనలో పేర్కొన్న "ఎప్పుడూ ఇంతే" గ్రంథస్వామ్యము నాది.

సదరురచనలో "రాజమంద్రివాస్తవ్యులగు శ్రీ రామాచారిగారు" అని మొదటిపంక్తిలో ఉన్నది. ఆపేరుగలవారు రాజమంద్రిలో ఇద్దరుండేవారు, ఈమధ్య ఆయిద్దరుకూడా ఇక్కడ కనిపించటంలేదు. వారిలో ఒకరైన శ్రీముదుంబై శ్రీరామాచారిగారు "మాత్రమే వేషములు వేయువారు, రెండో ఆయన లెక్చరర్లు నేర్చాడేమోకాని, వేషాలు ఇదివరకు వెయ్యలేదు. అందువల్ల, ఏ 'శ్రీరామాచారిగారు' వచ్చి మీ హైదరాబాదులో నటించారో సదరు రచనవల్ల స్పష్టంగా తెలియుటంలేదు. అక్కడకు వచ్చినవారు శ్రీముదుంబై శ్రీరామాచార్యగారు అయివుండరు, ఏమంటారా, వారే అయినయెడల "ఎప్పుడూ ఇంతే అనునాటకములోని ప్రధానపాత్ర" వారు ప్రదర్శించిగాని, పఠించిగాని ఉండరు. వారిక నారచనలనుగురించిన ప్రదర్శనాంగీకారము ఇవ్వనని నేను వారితో పలుపుర సమక్షంలో చెప్పియున్నాను. అక్కగారవంగల శ్రీముదుంబై 'శ్రీరామాచారిగారు' నారచనలోనిమాటలు నా అనుమతి తిరస్కరింపబడియుండ సభప్రదర్శనము అనునేర మొనర్చి తమజిహ్వకు కళంకము తెచ్చుకొనిఉండరు. ఇక, ఆరెండవ "శ్రీ రామాచారి" గారు వేషాలు ప్రారంభించిన, గ్రంథకర్త అనుమతిలేనిదిట పారయిటలు ఆడకుండాలి, నావద్దనుండి లిఖితపూర్వకమైన అనుజ్ఞ లేకుండా నారచనగాని రచనలో భాగముగాని, టిక్కెట్టుతోగాని ఊరకేగాని, పఠించుటగాని ఆడుటగాని, సభాముఖమున ఎవ్వరూ చెయ్యరు. ఈవిషయములో వీరిద్దరిలో ఎవరికికూడా నేనుఅనుమతి ఇవ్వలేదు, ఈపరిస్థితులలో, "రక్షిహోస్టలు" లో ౨౮-౭-౪౩ తేదీని ప్రదర్శనముచేసిన దగా "శ్రీరామాచారి" గారి మీద నేను తగినచర్యతీసికొనవలెను. వారికెన్ని, తెలంగాణాఆంధ్రులకును ఈసంగతి తెలియవలెనంటే మీపత్రికయే మార్గమనితోచి, తమరిని ఇదిప్రకటించుటకు కోరినాను, ఈరచనచూపగలవారైన నాకు వయినములు వ్రాసి సాయపడగలరు.

విధేయుడు,

భమిడిపాటి కామేశ్వరరావు.

మహారాజశ్రీ గోలకొండ పత్రికాధిపతిగారి సన్నిధికి భాద్రపద శు౹౧౪లు కవసంట్ల నందారెడ్డి వ్రాసుకున్నదేమనగా స్వభానుసం౹౹భాద్రపద శు౹౹౧ అనాటి గోలకొండపత్రికలో నావివాహం విషయముజరుగనిది వ్రాసినారు జరిగినది వ్రాయలేదు. జరిగినవిషయమేమనగా నామొదటిభార్యకు సంతానంలేదు రెండోభార్యకు ఆడపిల్లలు 3 మొగపిల్లలు—౨-౫-౧౦-౧౧ సం౹౹లుగలవయస్సువున్నవి. యిదివరకే ౧౮సం౹౹ ౧౦ నెలల ఒకఆడపిల్లకు పెండ్లి అయ్యెను. ఆయనరెండోభార్య చనిపోయ్యేకాలమందు పిల్లలుచాల చిన్నచిన్నవాండ్లు తల్లిలేనిది పిల్లల రక్షణయేమాత్రంజరుగక నీకు మేలువుండదు. కావున నె మీబంధువులపిల్లను పెండ్లిచేసుకొనుమని చెప్పినదినాకు ౪౫సం౹౹లు వుంటుంది యంతభాక్తాగ్రేసరులైన యంకేమాతాగ్రేసములైన పిల్లల చిన్నతనంలో తల్లిసంరక్షణలేనిది వృద్ధికిరారుకదాఅని అక్కడక్కడనిచాలించితిని పిల్లమయిస్తామని అంటె మరుపిల్లలవుతె నా చిన్నపిల్లల సంరక్షణ కాదనినే నాసమీపబంధువులకు నిరాకరించి కంబాలాపురంలో నాసమీపబంధువుకు తన ౧౪సం౹౹ ౮ నెలల గందినాలవయస్సుగల తనకొమార్తెను యిచ్చినందుకు పెండ్లిఅయినదికాని నాకు ౬౦సం౹౹లులేవు ౧౦సం౹౹లపిల్లను పెండ్లిచేసుకొనలేదు. నాకునాలుగొపెండ్లికాను దుర౦లు యివ్వలేదు యిది వున్నసంగతి జరిగినసంగతి మనవి.

చందారెడ్డి.

విచారణలో నున్న ఖైదీ పలాయనము

బెజవాడ, సెప్టంబరు ౧౩

క్రొత్తకాలముక్రింద భారతదేశరక్షణనిబంధనల ననుసరించి అరెస్టుచేయబడి ఇప్పుడువిచారణలో నున్న పూనావాసుడు వి. సి. కులకర్ణి అను నతనిని పోయినశనివారమునాడు కోర్టునుండి లాకప్‌లోకి తీసికొనిపోవుచుండగా, అతడు తప్పించుకొని పారిపోయెను. పోలీసులు తేసికొనివచ్చి ఒకహోటలులో దిగినపుడు అతడు అక్కడనుండి పారిపోయెనని చెప్పుచున్నారు.

యం. యస్. యం. రైల్వేపై రైలుబండికి ఉపద్రవం

బొంబాయి, సెప్టంబరు ౧౩

ఇటీవల సంగ్లిసంస్థానపు సరిహద్దునందు నాంద్రెను బ్రహ్మగాపూరకు మధ్యనొకసామానుల రైలుబండి పట్టాలనుండి తొలగుటకు కారకులైన వారలను అరెస్టుచేయుటకు ఉపకరించు సమాచారమును తెలిపినవారికెవరికిగాని యం. యస్. యం. రైల్వేకంపెనీవారు రూ ౫౦౦౦ల బహుమానమిచ్చెదమనినట్లు ఒకప్రభుత్వప్రకటనలో తెలుపబడినది ఈమాట రెండునెలలకాలము అమలులో నుండగలదు. (ఫ్రీప్రెస్ జర్నల్)

తెనుగు వాఙ్మయములో హాస్యరసము

(శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు, బి.ఏ; బి.ఎల్.)

[నాలీరు ౧౩౫౨ ఖొ॥నాడు సురవరము ప్రతాపరెడ్డిగారు హైదరాబాదు ఆకాశవాణినుండి దీని నుపన్యసించిరి. ప్రకటనార్థ మనుమతించిన రేడియో వారికి మా కృతజ్ఞతలు. గో. ప]

నవరసములలో హాస్యరసమొకటియని భరతమునికాలమునుండియు ఆలంకారికులందరున్నూ అంగీకరించినారు. హాస్యమనగా ఏమియో అందరకు తెలుసును.

"సమ వికృతపదవేషాలంకార ధార్ష్ట్య లౌల్య కుహకా సత్ప్రలాప వ్యంగ్యదర్శన దోషోదాహరణాదిభిర్విభావైరుత్పద్యతే." అది ఆరు విధాలు. ౧ స్మితం, ౨ హసితం, ౩ విహసితం, ౪ ఉపహసితం ౫ అపహసితం, ౬ అతిహసితం అని. ఇతరులననుకరించుట, వికృతముగా నాచరించుట, వ్యంగ్యముగా సంభాషించుట, పరదోషముల హేళనము చేయుట ఇట్టివన్నియు హాస్యమనబడును.

సంస్కృత వాఙ్మయములోనే హాస్యరసము తక్కువ. అది కావ్యాలలో పరిశోధించితే కాని కనబడదు. నాటకాలలో హాస్యానికిగాను విదూషకుని ప్రత్యేకముగా సృష్టించిరి. కాని వాడెల్లప్పుడును తిండిపోతుబాపడై యుండెను. భాణములలో హాస్యమును ప్రధానముగా పోషింపదలచిరి. కాని యదంతయు పచ్చిబూతు పంచాంగముగా పరిణమించెను. చాటువులలోను బూతులను వదలితే మిగిలిన హాస్యము తక్కువే.

ఇదేమర్యాద తెనుగునకునూ వర్తించునని స్థూలముగా చెప్పవచ్చును. తెనుగు ప్రబంధాలలోను పురాణాలలోను హాస్యము చాలాతక్కువ. నాటకాలు నిన్న మొన్నటివరకు లేకపోయెను. వాటికి బదులుగా శతకాలు వ్రాసిరి. అందులో కొన్నిటియందు హాస్యరసము కనబడుచున్నది. చాటువులలోనే యెక్కువగా హాస్యరసము నిండియున్నది.

హాస్యాని కెనుగువారు పనికి రారు. తెనాలి రామలింగని బోలిన [illegible] తెనుగువారు లేరా? అక్బరు చక్రవర్తి వినోదపాత్రుడై యుండిన వీరబలుడు(బీర్బల్) గోదావరీజిల్లాలో పుట్టి పెరిగిన తెనుగువాడని చాలామందికి తెలియదు. ఇట్లుండినను తెనుగు సాహిత్యములో హాస్యరసము విరివిగా కానరాకుండుట యేమునకు? పలువురు తెనుగు విద్వాంసులు హాస్యమంటే పచ్చిశృంగారమని భ్రమపడిరి. అందుచేతనే తెనుగు సాహిత్యములో శృంగారాతిశయమును, జుగుప్సాప్రసంగములను హాస్యమును పాడుచేసినారు.

శతక వాఙ్మయములో హాస్యము కొంతవరకు కనబడుచున్నది. చంద్రశేఖరశతకము ముఖ్యముగా పేర్కొనదగినది. కాని దానిలో తెలుగు [illegible]. రామలింగేశ శతకములోను కుక్కుటేశ్వర శతకములోను కొన్ని మంచి భాగాలున్నవి. వేమన శతకమందు [illegible]. కాని తక్కువ. కవిచౌడప్ప పరేసరే! పుస్తకమంతా బూతుల బుంగ. [illegible] అందులో లేదు. అది బూతులే యున్నది.

ఇక పురాణ ప్రబంధాలను గురించి విచారింతము. పురాణాలు సంస్కృతమునుండి పరివర్తన చేయబడినట్టి ఇతిహాసాదికములు. అందు హాస్యరసమునకు తావులేదు. అయినను మన తెనుగు భారతములో అందందు మూలములో లేనట్టి హాస్యరసమును తిక్కనసోమయాజిగారు పోషించినారు. కీచకవధ ఘట్టమందు ద్రౌపది సైరంధ్రిగా [illegible] చీకటిలో భీమునకు [illegible]. కీచకుడు నాట్యశాలలో [illegible] తనకొరకు [illegible] అప్పుడు [illegible]

ఇట్టివాడవు కావున నీవు నిన్ను
బోగడికొందరకు [illegible]
[illegible]
[illegible]
నాయొద్దకు నేర్చినప్పుడే
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] ఫలమే

[illegible] ధర్మరాజు [illegible]

"[illegible] నటుల [illegible]
[illegible]
[illegible]
[illegible]"

అట్లు గుటుంబ జేసి నాకు నాట్యంబులు నుంబరిచితులు, మత్పతిపై యాచకుడు కాడు, కీచకుండునుం గావున [illegible] గరువతనం బెక్కడిది?"

ఇదంతయునూ మూలములో లేనట్టిది. శ్రీకృష్ణరాయబారమప్పుడు కృష్ణుడు భీమునితో సరసమాడుట, ద్రోణుని భీముడాక్షేపించుట, కర్ణుడు భీముని నిందించుట, ఇట్టిఘట్టములు భారతములో చదువదగినవి. నాచనసోముడు ఊర్వశీనరకాసురుల సంభాషణమందును, హంసడిభకోపాఖ్యానమందును హాస్యరసము చాలాయుత్కృష్టముగా పోషించినాడు. తెనాలి రామకృష్ణుని నిగమశర్మోపాఖ్యానములో హాస్యపు జాడ కానవచ్చును. గౌరన హరిశ్చంద్రలో కాలకౌశికుడు, వీరబాహుడు, నక్షత్రకుడు అను పాత్రల పోషించుటప్పుడు హాస్యము ప్రవర్తించినాడు. హరిశ్చంద్రుని వీరబాహుడిట్లు వెక్కిరించెను.

"............ఈరాజు
సుకవాసి పనికంద, చూపు గుట్టంబు
మామిడి చిత్రించిపోయు, మేదకుండు
బూమెసుంటరి, ఎముబోతు పైనవాన,
మొండి, చల్లదప్పుడు, గోడ జేర్పు
చండిపోతునట్టి జాతియున్నాడు."

ఇట్టి శబ్దచిత్రములు కొంతవరకు సోమకవి సోమనాథునిలోగూడ కనబడుచున్నవి. చేమకూర వెంకటపతి రెండు కావ్యాలలోను కొంతవరకు హాస్యము స్ఫురించుచున్నది. కవిపతి అనంతుని సప్తపతిలో యేమి [illegible] హాస్యము గ్రంథమంతటను నిండియుండుటచేత దానికి తెనుగుసాహిత్యములో ఒక విశిష్టత యేర్పడుచున్నది. రంగకథలు కొంతవరకు సప్తపతి తెనుగు వాఙ్మయములో అగ్రస్థానము వహించియుండెడిది. శ్రీనాథునిలో అందందు హాస్యము కానవచ్చును. కాని శేషభాగము పచ్చిశృంగారమే. బాహ్యప్రబంధమున్నను శృంగారనైషధ ఘట్టములట్టివే, వల్లభరాయని క్రీడాభిరామములోను ఇదే అవస్థ. పోల్కూరి పండితుడులోను, పాల్కురికి పండితులోను చచ్చినవాటి కవిచిలుకు ప్రోలినక్షాంచిన భాగాలు అంతను గనున్నవి.

[illegible] శివశంకర శాఖాచిలాపము హాస్యరస ప్రబంధ రాజమని వర్ణించుకొనెను. కాని గ్రంథమంతయు పచ్చిబూతులతో నిండినది.

సీతుల తేనె రౌచించుక

బూతాడక నొరసనవ్వ పుట్టుమనరలో
అన్నుకవి చౌడప్ప ఇతని కాదర్శనివిగా కనపడు చున్నాడు. కాని

పదిసీతులు పదిబూతులు
పదిశృంగారములు గల్గు పద్యములు
[illegible]. ఇందు సీతులేలేవు. అందుచేత [illegible] తప్పనయేమేలు అన్నట్లు చౌడప్పయేమేలు యనక [illegible].

[illegible] ప్రశంసింపవలసి యున్నది అతని [illegible] నీతులును, హాస్యముగూడా మేళవించియున్నది. అతని పద్యాలలో [illegible] బూతుపద్యాలున్నవి. అట్టివాని పేరుతో స్వార్థులు రచించినట్లున్నది. చాటువులలో మంచిహాస్యమున్నది. హాస్యరసమును గ్రోలదలచినవారు చాటువులను చదువవలయును. కొన్ని యుదహరింతును-

లంకకుపోగా నసను తెచ్చియు
పొంకము గానున్న మేసి పాశిచేసిరయా
శంకర నాథునెరూరను
శంకరు నతిపీనిని, పీగ్ని శాఖాన అని యెంచా॥
మంచినము వాళ్ళు మంగలివారెకర
చంద్రశేఖరంమ జకాలుదాల్చె
కొండిరేను కట్టిను గోపాల దేవుండు
బ్రహ్మదేవు డెన్ని పాట్లుపడెనో!
శివుడద్రిని శయనించుట
రవిచంద్రులు మింటనుంట రాజీవాక్షుం
డవిరళమంగ శేషునిపై
పవళించుట నల్లిబాధపడలేక సుమీ॥
చాకివానిచేత జగడాలు పడలేక
సిరిగ నాడు పట్టుసీరకట్టె
శివుడు తోలుకప్పె సీ! మునిముచ్చోని
షైర పుండు చీరసార వైచె.

అన్యదేశపదములను చేర్చి చమత్కరించుట ఒక హాస్యము. హైదరాబాదు అగ్రహారికుడు తన అగ్రహారస్థితిని జంగలాత్ అధికారికి తౌరక్యాం ధ్రసంస్కృతభాషల సమ్మేళనముతో కూడిన శ్లోకాలతో ఇట్లు మనవిచేసుకొనెను.

ఫలంతేను మజ్కూర్ కలంబందుషాల్ సాల్
అలంమోదు గాహల్ స్వేచల్ టకుమాశల్
ఆవుర్ కోయ కొంపల్ మరీమాల కొంపల్
హమేషుల్ఫకంసల్ హమారే గ్రహారే.
గుమా రాజవాసుల్ హమారే గ్రహారే
కదాపీహిపంగా సజాచేయమందక్
హుకుమందీయతాం నోహతంచాపిదవ్యాత్
ఖుదా తేను దేస్తాత్ సదాజంగలీశ.॥

ఆధునిక వాఙ్మయములో వచనములోను నాటకాలలోను హాస్యరసమును ప్రధానముగ పోషించినవారు పలువురు కలరు. వీరేశలింగంగారి ప్రహసనాలు సాధారణమైనవే. చిలకమర్తి వారు తమ ప్రహసనాలని చెప్పినందున తెలియవచ్చినది. పానుగంటివారి సాక్షి ఒకభాగము చదివితే వారిరచనలన్నీ చదివినట్లే. బారిస్టర్ పార్వతీశం ఉత్తమోత్తమహాస్యరసగ్రంథ రాజము. కాని అది నేటికిని అసంపూర్తిగానే యున్నది. మునిమాణిక్యంగారు రోజు కాంతమ్మా సాజీవనమును లలితహాస్యముతో వర్ణించినారు. వేంకటరాయశాస్త్రిగారి ప్రతాపరుద్రీయము అద్భుతహాస్యరసప్రపూరితము. భర్తవరం కృష్ణమాచార్యులు అనేక హాస్యరూపకములను రచించిరి. ఇటీవల మల్లాది అవధానిగారు హాస్యరచనల రచించిరి. కానిఖల్లితో వసంతమాత్రమట్లు వారుగురుపాటి వారివలె పురాణపురుషులను అవహేళనము చేయజూచిరి. భమిడిపాటి కామేశ్వరరావుగారి రచనలలో హాస్యమున్నది. వ్యావహారిక భాషా మకుటమగుక న్యాయముల్ కొన్ని ఎవరునూ చదువ గూడదు. కాని ఇంగ్లీషు డాక్టరు శుద్ధికలవారే దాన్ని ఆనుభవించగలుగుతారు. గిరీశాన్ని, పేరిగాన్ని, యెంకిని, కాంతమ్మను, జంఘాలశాస్త్రిని, పార్వతీశాన్ని, కిన్నెరసానిని సృష్టించి ఆంధ్రులను ఆనంద సాగరతరంగములపై ఓలలాడించిన కవికుమారులు అపారమగు భాషాసేవ చేసినట్టి సిద్ధహస్తులు. అయినను ఆధునికాంధ్ర వాఙ్మయములో హాస్యరసము ఇంకా ప్రారంభదశలోనే యున్నదని చెప్పవలెను.

భారత దేశమంతటను నిరాహారములు, రోగములు

వందలకొలది జనుల మరణములు

హౌట్రా, సెప్టెంబరు ౧౭

అగస్టునెలతో అంతమైనవారములో బీహారులో ౫౦౦ మందికి కలరా సోకినది. అందులోనుండి ౧౬౫౫మంది మరణించిరని నేటి ప్రభుత్వప్రకటనలో తెలుపబడినది. ఆరాష్ట్రమందు గయాజిల్లాలో రగున్నమందికి కలరాతగులగా ౫౬౦మంది మరణించిరి. ఈదేశారమందు స్ఫోటకముచలన ౯ మంది మరణించిరి. (అ.ప్రె.)

మున్షీగంజు, సెప్టెంబరు ౧౦

ఇక్కడ ఎంతధరయిచ్చుటకు సిద్ధపడినను మునిసిపాలిటీలలో బియ్యము దొరకుటయే లేదు.

ఢక్కా, సెప్టెంబరు ౬

నిన్న మిట్ఫోర్డుహాస్పిటల్ లో యమునాదేవి లోనికి తిండిలేక మాడుచున్న ౧౩మంది చేర్చబడిరి. నేత్రకోణాఅనుచోటిలో తిండిలేనివారలు ౩గ్గురు మరణించినట్లు అక్కడినుండి తెలిపినది.

కరాచివారగుమూల్చంద హరిరాంగారు పక్క తిండికై ఉపయోగించవలసినదని కోరుచు ౫౦౦౦ లను డాక్టర్ శ్యామప్రసాదు ముఖర్జీగారికి పంపించినారు.

కరాచి, సెప్టెంబరు ౧౧

కరాచిజిల్లాజైములలో న్యాయస్థానవిచారణ లేకనే నిర్బంధింపబడియున్న కాంగ్రెసుఖైదీలును, నాలుకైదుగురు ఖైదీలును బెంగాలుక్షామబాధితుల సహాయార్థము ౧౦౦౦౦ రూ. విరాళమునిచ్చినారు. (యు.ప్రె)

సాంగ్లీలో తిండిదొరకక చావులు

మిరాజు, సెప్టెంబరు ౧౧

సాంగ్లీసంస్థానములో కగాలిపూరులో కూటికి లేనివారలైయిరువురు మరణించినట్లువార్తవచ్చినది. భార్యా భర్తలు, నల్గురుపిల్లలు తిండికొరకై అడుగుచుండగా కోరగాపూరులో స్టేషను లోనే కనిపించిరి. వారలు ఆహారముచక్కగ దొరకక ఆల్చిపోయిరి, వారలు కన్నడము, హిందూస్థానీ భాషలను మాట్లాడగలరు. (యు.ప్రె)

కలకత్తా, సెప్టెంబరు ౧౧

నేటి "స్టేట్స్‌మన్" పత్రికసంపాదకీయములో ఈక్రింది విధముగ ప్రకటించిరి:—

"గురువారమునాడు కలకత్తా ఆస్పత్రులలో చేర్చబడిన తిండిలేని ౧౨౫ మందిని గురించి తెలుపుటకు ఇంకను ఈరాష్ట్రములో ఆహారపదార్థములు లేనందువల్ల కలిగినఫలితములను తెలుపు ఇతర సమాచారమును ప్రకటించజాలమనుచు మేము విచారపడుచున్నాము. ఇంతవరకును ఈసమాచారములను తెలుపుచుండిన బెంగాలుప్రభుత్వప్రచురణశాఖాధికారిప్రకటనలో ఈసమాచారములను ప్రకటించవచ్చునా ప్రకటించరాదా అనువిషయమును గురించి ప్రభుత్వమువారు ఆలోచనచేయుచుండిరని మాకు తెలిపినారు. ఇతరపత్రికలకు అట్టిసమాచారములను అందజేసినట్లు చెప్పినారు. సెంసారు వారు ఈసమాచారములను ఆస్పత్రులవారు తెలుపకుండునట్లు అధికారులు దానినినిషేధించినారు.

చావకముందే నక్క పీకుట

బ్రాహ్మణ్‌బారియా, సెప్టెంబరు ౧౩

పోయినగురువారము సాయంకాలము ఒకడు ఆహారములేక వీధిలోపడియుండగా చూచినవారలు ఆతనినిరక్షించునంతలోనే అతడు మరణించెను.

మోగ్రాబజారులో ఒకడు ఆహారములేక రోడ్డుప్రక్కన నిశ్చేష్టుడై పడియుండగా అర్ధరాత్రివేళ ఒకనక్కవచ్చి ఆతనికాలిని పీకుచుండెను. ఆత్రోవనపోవుచుండిన ఒకడు ఆ కేకలు విని ఆతనిని ఉద్ధరించెనుగాని తుదకు అతడు మరణించెను.

కలకత్తా, సెప్టెంబరు ౧౭

నేటిసాయంకాలము ౧౧గంటలవరకు హిందూసత్కారసమితివారు ౫౦౦ శవములను, అంజుమన్‌ముఫీదుల్ ఇస్లాంవారు ౮౦ శవములను సంస్కారముచేయించిరి. ఈ శవములు తిండిలేక మరణించినవారలవి.

కలకత్తా, సెప్టెంబరు ౧౭

శనివారమునాడు కలకత్తా ఆస్పత్రులలోకి ౧౩౫మంది తిండిలేక అవస్థపడుచుండినవారలు చేర్చబడినట్లు బెంగాలుప్రభుత్వ ప్రకటనశాఖాధికారి తెలిపినాడు. కలకత్తానగరములో ఆస్పత్రులలో నిన్నతిండిలేక బాధపడుచుండినవారలు ౧౩౫మంది. వారలలో ౩౫మంది మరణించిరి. ౯౩ మంది వదలిపెట్టబడిరి.

* *

కలకత్తానగరములో అమృతబజారుపత్రికవారు ఉచితముగ భోజనము పెట్టిరి. మార్వాడిరిలీఫుసమితివారు చేసినవిరాళములు రూ౧౦౦౦ మించియున్నవి." అమృతబజారు పత్రికవారలు బాధితులకు పంచుచుండుటకు సహాయముచేయు నుద్దేశ్యముతో ఏర్పాటుచేసిన నిధిమందు రూ౧౦౦౦లను బాకర్‌గంజుజిల్లా హిందూసభయొక్క అధ్యక్షునికి ఇచ్చెదమనినారు.

బెంగాలులో క్షామబాధితులరక్షణకై సంయుక్తరాష్ట్రపు యుద్ధసమితివారు ఒకలక్ష రూపాయీలనిచ్చినారు. నేపాలు మహారాజుగారినుండి రూ౧౫౦౦లను, మైసూరుమహారాజుగారినుండి ౫౦టన్నుల వరి బియ్యమున్ను పంపబడినవి.

నోవాఖలి, సెప్టెంబరు౧౩

ఈజిల్లాలో బాధితులరక్షణసమితివారు రక్షణకార్యముకొరకు ధనమునర్థించుచు చేసినవిజ్ఞప్తిలో ఇట్లు తెలిపినారు.—

మధ్యతరగతిజనులు తలుపులు బిగించుకొని సుఖమరణమునకై నిరీక్షించుచున్నారు. ఈజిల్లా అంతటను కఱవువల్ల గడచిన కొద్దిమాసాలలో చాలా మంది మరణించినారు. కొందరు బిచ్చమెత్తుకొని బ్రతుకుచుండిరి. కాని బిచ్చముకూడ కఱవుకాగా, వారలు గంజితోను, ఆనల పారవేసిన వంటపదార్థములతోను తినుచేయు ఆకులుదుంపలతోను ప్రాణధారణచేయుటకు యత్నించిరి. ఇందువల్ల జలోదరము కలరా, గ్రహణిరోగములు కలిగినవి, చెప్పదగిన వైద్యసహాయము లేనందున పురుషులు, స్త్రీలు, శిశువులు ప్రతిరోజు అధికముగా మరణించుచున్నారు.

కొందరు రోడ్లమీద మరణించుచున్నారు. బ్రతికియున్నవారలకు ఈశవములతో చిక్కుఏర్పడినది. ఒక్కొక్కప్పుడు శవములను సరిగాదహనముచేయుటగాని, పూడ్చిపెట్టుటగాని చేయక నదులలో త్రోసివేయుచున్నారు. బియ్యపుధర చాలమందికి అందుబాటులో లేదు. ఇక్కడివారలకు క్షామము మూలమున మహామారి వ్యాపించునేమోయను భయము కలుగుచున్నది. (అ-ప్రె)

ఢక్కా, సెప్టెంబరు౧౧

పోయినవారములో (సెప్టెంబరు౫వ తేదినుండి౧౧వ తేదివరకు) మిట్ఫోర్డుఆస్పత్రిలో యమునాదేవి ఆస్పత్రిలోకి ఆహారములేనివారలు ౭౫మంది చేర్చబడిరి. వారలలో ౧౫గురు మరణించిరి. ప్రతిరోజు విధులనుండి శవములను ఎత్తివేయుచున్నారు. ఇందుకై ప్రత్యేకసంఘమువారు ప్రత్యేకముగాకొందరిని ఏర్పాటుచేసినారు.

మదారిపూరులో ప్రతిరోజు ఆహారములేక ౫౦మంది మరణించుచున్నట్లు చెప్పుచున్నారు.

[illegible], సెప్టెంబరు ౧౩

రెండురోజులనుండి ఇక్కడ దుకాణములలో బియ్యము దొరకుటలేదు, ఏరోజుకారోజు బియ్యము కొనుక్కొనుచుండువారలకు ఆహారము లేకుండ పోవుచున్నది. (ఉ.ప. [illegible])

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలి రూపాయలు
ఆరునెలలకు " 3-10-0 "
బ్రిటిషిండియాలో సంవత్సరానికి ఖర్చులు
విడి ప్రతిక 0-1-6
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Volu 18 — No. ॥ *Published on every Monday and Thursday Hyderabad Dn* 20—9—1943

నిత్యావసరములు:—రోగములు
వందలకొలదిజనుల మరణములు
(వెనుక పేజి తరువాయి.)

కొమిల్లా, సెప్టెంబరు13
ఇక్కడిదుకాణములలో బియ్యము కంట్రోలు అయ్యె ధరమునకు దొరకుటలేదు. దుకాణాలలో బియ్యముకొనుటకు లేనేలేవు. మరుగునకు రూపాయికిచ్చు 'ఆటప్, బియ్యంమాత్రమే ఉన్నవి.

కలకత్తా, సెప్టెంబరు 14
సెప్టెంబరు13 తేదీ కాంబెల్ ఆస్పత్రిలో నామంది కెజారాఆస్పత్రిలో 21 మంత్రిసాగోర్ దత్తు ఆస్పత్రిలో మంది, లేక్ క్లబ్ యమర్జెన్సీ ఆస్పత్రిలో 8గురు, సుకేశ్ చంద్ర ఆస్పత్రిలో ఇద్దరును మరణించిరి.

బొంబాయిలో 'జన్మభూమి' 'నూతనవర్తమానము' పత్రికలు ప్రారంభించినక్షామ నిధికి రక్షణనిధికిచేర్చిన ధనము సెప్టెంబరు తేదినాటికి రూ. లక్షలకుమించినది.

* *

బెంగాలు,బీహారులలోను, ఇతర రాష్ట్రములలోను బాధితులరక్షణకై ధనమును పోగుచేయుటకును అహమ్మదాబాదునగరంలో సెప్టెంబరు 12 తేదీనజరిగిన మహాసభలో అప్పటికప్పుడు లక్షలకు పైగా రూపాయిలు వసూలయ్యెను.

* *

కలకత్తా "స్టేట్సుమన్"పత్రికలో ఒకకలకత్తావాసుని లేఖనుండి ఈ క్రింది వాక్యములు సంక్షిప్తముగ గ్రహించబడి ప్రకటించబడినవి.

సోనాపూరులో స్టేషనువద్ద నిన్న సాయంకాలమునుండి ఒకశవము పడియుండగా నేను చూచినాను. దానిని ఎవ్వరు తీయుటకు ఎవరును ముందుకు రాలేదు. జిల్లామేజిస్ట్రేటుకు దగ్గరకుపోగా వారు అక్కడి ప్రజలే కలిసి ఆశవమును ఖననము చేయించేఏర్పాటు చేసికొనవలెనని అనిరి.

బాలిగంజుస్టేషనులో ఒకశవము విపరీతముగా కుళ్ళిపోయి యుండగా చూచుటకు ఘోరముగా యున్నది. అది అక్కడనే నాలుగురోజులనుండి పడియుండెను. కాని ఎవరును దానిని దహనము చేయుటకు శ్రద్ధవహించరైరని నాకు అక్కడివారు చెప్పిరి. నేను హిందూసత్కార సమితి కేంద్రమునకు తెల్పగా వారుపోలీసు అనుమతి లేనిది మేమేమిచేయగలమనిరి. నేను పోలీసుస్టేషనుకుపోయి తెలుపగా, వారుఒక పోలీసుపోస్టు తెలియజరచవలసినదని నాతోజెప్పిరి. నేనుఆనేనులకు పోయినచో తెలిసికొని నాతో సహాయముచేయువారు లేకపోయిరి. మనము నాగరికత మార్గములో యున్నామా?

కలకత్తానుండి ప్రకటింపబడుచుండు "అమృతబజారుపత్రిక"యొక్క సెప్టెంబరు 14 తేదినాటి సంచికలో ఈ క్రిందివిధముగ వ్రాయబడెను:—

ఆకలిచావులనుగూర్చి వారలు సమస్యను సుస్పష్టమైన పరిష్కారమును ఆస్సాంలోని మాసపత్రిక యొకటి తెలుపుచున్నది. "ది స్టేట్ క్రానికల్" అనుపత్రికలో ఇట్లు వ్రాయబడినది. ప్రతి కలలో పెద్దగోల పెట్టగా, బెంగాలు ఈశాన్యభాగమునుండి ఆహారము లేక కృశించిన, చావబోవు వ్యసనచారులందరిని పోలీసులు వెదకివెదకి పట్టుకొని రైలువాహనాలలో పెద్దసజీవమాత్రమైన మానవులను పంపిరి. ఎక్కడికో ఆ కలరాజన్యభూములకు పంపించినారు. ఆవార్త ఎంతవరకు నిజమైనదో మాకు తెలియదు. అదినిజమేయైనచో మానవులకు అట్టిఘోరము జరుగుటకు హేతువులైన అధికారులచర్యను ఎంతగా ఆక్షేపించినను చాలదు. ఆకలిబాధకు తినువారలకును అన్నపానీయములిచ్చుటకట్టి ఏర్పాటులను గాని చేసియుండినట్లు కానరాదు. ఈ బాధలకు గురియగువారలంతయు ముసల్మానులేయని మాసపత్రిక పత్రికలో తెలుపబడినది. ఆస్సాంలో ముస్లింలీగుమంత్రివర్గము అధికారములో నుండగా ఇట్టివి జరుగగలవో తెలియకున్నది. ఇది ఘోరముగానున్నది.

గ్రంథము జప్తు

ఈ నెల 1తేదినాటి ఒకదు రచించబడినటువంటి పి. రమాకాంత్ చే ఒరియాలో వ్రాయబడి ముద్రాశాలలో ముద్రితమై ప్రకటితమైనదని తెలుపబడెను. "1942 నాటి విప్లవము" అను అర్థముగల శీర్షికతో గల ఈ ఒరియా పుస్తకము నొకదానిని సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు జప్తు చేసికొనినారు. ఆపుస్తకమును ప్రకటించుట భారతరక్షణ నియమములననుసరించి నేరమగునని వారనినారు.

(ఆ-ప్రె)

మునిసిపల్ టీకాకమిటీలు

హైద్రాబాదురాష్ట్రములో వైకమిటీలు క్రొత్తరాజ్యాంగశాసనాన్ని బట్టి త్వరలో ప్రవేశపెట్టుటకై ఏర్పాట్లు జరిగినవి.

10,000 జనసంఖ్యకన్న ఎక్కువగల పట్టణాలలోను జిల్లాప్రధానస్థలములందంతటను మునిసిపాలిటీలు స్థాపింపబడును. మరియు 5000 నుండి 10,000 జనసంఖ్యగల ప్రతిపట్టణములోను పట్టణకమిటీలు అనుపేరుతో స్థాపింపబడును. మునిసిపాలిటీలలో ఆరమందిసభ్యులుందురు. వైగాబక అధ్యక్షుడుండును, ఎన్నుకొన్నబడినవారు 2 పాళ్లు ప్రభుత్వనియమితులు 3 పాళ్లు. ఎన్నికలువర్గాలవారీగా జరుగును, ప్రభుత్వముపుష్టంపస్తే కొన్నిటిని రద్దుచేయవచ్చును. మునిసిపాలిటీలకు అధ్యక్షుడుగా తాలూక్దారుండును. పట్టణభూస్వాములు, ఇండ్లయజమానులు, పరిశ్రమలవారు వ్యాపారంవారు, స్త్రీలు, బెంచివారు, వకీళ్లు, వైద్యులు—వీరినుండి సభ్యుల ఎన్నికలు జరుగును. ప్రతిసభ్యుడు 2ఏండ్లుసభ్యుడుగానుండును. హిందూ ముస్లిములు సరాసరి సగంసగ ॥

ఈ కమిటీలు ప్రభుత్వాజ్ఞ అదుపులో నియుండును. ఇవి బజారువెలుతురు, నీటికుళాయి, వీధులుతోవ్వు, ముసికికాలువలకు శెరింపు, పాయఖానాలను ముసికి చెయుటమేయుటు, కాపలంటుకొనిన అరికించుట, అపాయకరమగు వ్యాపారుల నిరోధము, వీధులలో ఆటంకాలను తొలగించుట, వీధుల ముఖాలను మార్చుట, కట్టుట, మార్కెటులను వైద్యశాలలనువిచారించుకొనుట బావిచెరువులను చెరువులను భావులను సరిచూచుకొనుట, చచ్చినవారినిపుట్టినవారిని రిజిష్టరులో ఎక్కించుకొనుట, స్కూటకంటికాలుతీయుంచుట, అంటువ్యాధులు వ్యాప్తికాకుండా కాచుట, ప్రాథమికబళ్ళ భవనాలను పరిశోధించుట సుస్థిరొనుంచుట, బంకెలకొడ్లను, నివారించుకొనుట, వైద్యాలయాలనుస్థాపించుటు విహారారామములను ఏర్పాటు చేయుటు గ్రంథాలయాలను పోషించుట మున్నగునవి. వీటింటే సహకారసంఘవ్యాప్తి, గృహపరిశ్రమలు, కాన్పుశాలలు, స్థాపించుట ఇవి కూడ పనులై యుండును.

సభ్యులు వీటి పర్యవేక్షణ చేయును ఆతనికి సరిపడకపోతే దేనినైనా ఆపివేయవచ్చును. అతని పైవీలు ప్రభుత్వమువద్దనుండును.

ఈ కమిటీలు ఈక్రిందిపనులను విధింపవచ్చును. (1) ఆస్తిపన్ను రూపాయికి ఆణాలు, (2) ఉద్యోగపన్ను (3)బండ్లపన్ను (4) బార్బర్షాప్ (5)జాతరపన్ను (6)నీటిపన్ను.

నిజాం జమియ్యతు ... ని జమేదారి ఉద్యోగమును వదలుకొనుట

ము.ఘు.వ.నిజాం గారుకెఆబాక్ నాటికు పేవర్క్ లో ఈ క్రిందివిధముగా ఫార్సీభాషలో వ్రాసినారు. నజాంజమియ్యతుఅనగా సైన్యశాఖ, ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సుప్రసిద్ధ మతసాంఘిక సంఘము, దానిఅధ్యక్షుడునుఅనగా మౌల్వీబహదురుఖానుగారు. (పూర్వప్రబహద్దరు) ఇత్తెహాదుల్ ముస్లిమీనుయొక్క అధ్యక్షుడును, జాగీరులు ఇతరగౌరవములు మాకు నజర్ (కానుకగా) ఇచ్చుటకుమందు, తానే హైదరాబాదు ప్రభుత్వము ద్వారా మాసన్నిధికి విజ్ఞాపనము పంపుకొని కోరియుండిన దేమనగా:— సైన్యశాఖకు సంబంధించి ప్రకటితమైన నియమములను నిబంధనలను అనుసరించి, ఎవరును రాజకీయవిషయములలో పాల్గొనకూడదు. ఆతడు సైన్యశాఖతో సంబంధము కలవాడై యున్నాడు. మరియు, రెండవవాడుకమున, విజ్ఞాపనము పంపుకొనిన యతనురాజకీయవిషయములను వదలుకొనుటకు ఇష్టపడుటలేదు. కనుక తనను పై ఉద్యోగమునుండి విముక్తునిగా జేయవలయును (వగైరా) ఇత్యాదియు.

అట్లే, ఆయుద్యోగమును గురించిన పరిష్కారము ఇంకను జరుగకయు లేదు. ఆ విషయముఆపియుంచబడెను. ఈకారణమునుబట్టి మా ప్రభుత్వముయొక్క అభిప్రాయమేమనగా:- ఎక్కువఆలస్యముకాకుండ త్వరగా (ఎట్లుమంచిదనితోచిన అట్లు) జరుగవలయును. అప్రకారమే మేమును ఈయభిప్రాయముతో ఏకీభవించి, ఈయుద్యోగవిషయమైన ఈ దిపరిష్కారమును గురించి ఆజ్ఞలను కొన్నిటిని చేరపంపియున్నాము. ఏలయనగా, సైన్యశాఖాస బంధమున ప్రకటితమైన నియమములపాలించుట (అమలు) తప్పనిసరియైయున్నది. మరియు ఇదియే మా ప్రభుత్వము యొక్క అభిప్రాయమై యున్నది!!

శ్రీమతి అమృతకౌరు గారితో పార్లమెంటుసభ్యుని సంభాషణ

సిమ్లా, సెప్టెంబరు 14
ఇటీవల ఇక్కడికివచ్చియుండిన సైనికోద్యోగియు, పార్లమెంటు సభ్యుడునునగు గ్రాంట్ ఫెరిస్ గారుగాంధిమహాత్ముని శిష్యురాలు అగురాజకుమారిఅమృతకౌరుగారిని కలిసి మాట్లాడినారు.

చియాంగ్ కై షేక్ గారు చైనా అధ్యక్షుడగుట

నేడు చైనాకేంద్రకార్యనిర్వాహకసమితి సమావేశమునందు చియాంగ్ కై షేక్ గారు చైనాఅధ్యక్షుడుగ ఎన్నుకొనబడినారు.

పోలీసుల తుపాకులచే గ్రామస్థుల మరణము

దొంగలను కాల్చుటలో పొరపాటు

హుబ్లి, సెప్టెంబరు14
ఆరాకెరిగ్రామములో బందిపోటుదొంగలు గుంపుకట్టియున్నట్లు తెలిసి వారలను పట్టుకొనుటకై రాత్రివేళ పోలీసులు ఆగ్రామమునకు పోయి సీటీ ఊదిరి. అప్పుడే గ్రామస్థులు లేచి దొంగలువచ్చినారనితలచి యిండ్లవెలుపలికివచ్చిరి. వెలుపలికి వచ్చినగ్రామస్థులను బందిపోటుదొంగలని భ్రమించి పోలీసులు వారలపై తుపాకులను కాల్చిరి. అందువల్ల గ్రామస్థులిద్దరు మరణించిరి.

యుద్ధప్రచార పత్రము చించినందుకై అరెస్టు

బొంబాయి, సెప్టెంబరు 14
నిన్న అర్ధరాత్రి స్టేషనుహాజీబందరులో ఒకయింటికి అంటించియున్న యుద్ధప్రచారపత్రమును దాదిమియానురాజలను నేనకు చించియుండగా ఇద్దరు సైనికులు చూచిరట. అదించినవానిని చెప్పబడినవానిని పట్టుకొని పోలీసులు భారతరక్షణ నియమములననుసరించి అరెస్టు చేసినారు. తర్వాత అతనిని మాజగాంపూరాకోర్టులో (ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు) వి. కె. మర్దన్ గారిసన్నిధిలో హాజరు పెట్టినారు.

(ఫ్రీప్రెస్ జర్నల్)

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Dn. Editor S. Pratap Reddy, F